క్లుప్తంగా

ప్రభుత్వ భవనాలు ప్రారంభం



ప్రభుత్వ భవనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల : మండలంలోని చిలంకూరులో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల భవనాలను ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి గురువారం ప్రారంభించి మాట్లాడారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరువులో ఉండే విధంగా పాలన వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత మన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి, ఉప మండలాధ్యక్షుడు మల్లు మోహన్‌రెడ్డి, ఈఓపీఆర్డీ రహంతల్లయ్య, ఎంపీటీసీ కొండయ్య, వ్యవసాయ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ సాయిచరిత, సచివాలయ సిబ్బంది, వైద్య, వ్యవసాయ శాఖల సిబ్బంది, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి విరాళం



విరాళాన్ని అందజేస్తున్న జెడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి

చెన్నూరు : మండలంలోని శివాలపల్లె దళితవాడలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి చింతకొమ్మదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజుల రెడ్డి గురువారం ఆలయ కమిటీ సభ్యులకు రూ.50 వేలు విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అడిగిన వెంటనే ఈ విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక రాజకీయ సాధికారత సాధించాలి

కమలాపురం : ప్రస్తుత తరుణంలో మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని, అలాగే ఆర్థిక, రాజకీయ సాధికారత సాధించాలని సీనియర్ అడ్వకేట్ చంద్రవదన, ప్రముఖ మెజీషియన్ సుజర్‌కుమార్ తెలిపారు. గురువారం స్థానిక సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ, పీజీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం, మదర్ థెరిసా సేవా సమితి ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన నారీ శక్తి ఫిట్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మదర్ థెరిసా సేవాసమితి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజయ్‌కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పల్లా కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం

పులివెందుల టౌన్ : స్థానిక ప్రశాంతినగర్, అంకాలమ్మపేట సచివాలయాల పరిధిలోని 80, 81, 82, 83, 84, 87 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి గురువారం వైఎస్ మనోహర్‌రెడ్డి నివాసం వద్ద మేము సిద్ధం..మా బూతు సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్లు హాల్ గంగాధర్‌రెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి చంద్రమౌళిలు పాల్గొని బూత్ కమిటీలోని కన్వీనర్లకు, బూత్ కమిటీ సభ్యులకు ఎన్నికల్లో చేయాల్సిన విధివిధానాలను దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కోడిరమణ, వైఎస్సార్ సీపీ నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలి



ప్రజలతో మాట్లాడుతున్న డీఎస్పీ యశ్వంత్

ముద్దనూరు : రాబోయే సాధారణ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని డీఎస్పీ యశ్వంత్ సూచించారు. గురువారం రాత్రి ఆయన స్థానిక సీఐ దస్తగిరితో కలిసి మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన దేనేపల్లె, చిన్నకత్తెరపల్లెల్లో పర్యటించి మాట్లాడారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటును వినియోగించుకోవాలన్నారు.

అక్రమ మద్యం బాటిళ్లు స్వాధీనం

కొండాపురం : స్థానిక మసీద్ ఎదురుగా నూతన బైపాస్ రోడ్డులో గురువారం వాహనాలు తనిఖీ చేస్తుండగా ముద్దనూరు మండలం కొర్రపాడు గ్రామానికి చెందిన సుబ్బరాయుడు వద్దనుంచి 35 మద్యం బాటిళ్లు సీజ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ యోగీంద్ర తెలిపారు.

హర హర మహాదేవ

- నేడు శివరాత్రి.
- ఆలయాల వద్ద ఏర్పాట్లు పూర్తి



పులివెందులలో శివరాత్రికి ముస్తాబైన శ్రీమిట్టమల్లేశ్వరస్వామి ఆలయం

పులివెందుల టౌన్ : హరహర మహా దేవ శంభో శంకర అంటూ భక్తులు పరమేశ్వరుడిని ఆరాధిస్తారు. నేడు శివరాత్రి పర్వదినం సందర్భంగా శైవ క్షేత్రాలను అందంగా ముస్తాబు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని దేవదాయశాఖ అధికారులకు ఆదేశించింది. దీంతో ఆలయాల వద్ద కట్టుదిట్టమైన చర్యలతోపాటు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. పులివెందుల పట్టణంలోని మిట్టమల్లేశ్వరస్వామి, కోతిసమాధి ఆలయం, ఉమామహేశ్వరస్వామి (బసవన్నకట్ట), అమ్మవారిశాలలోని శివాలయం, కడపరోడ్డులోని శివాలయాల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని నామాలగుండు సిద్ధలింగేశ్వరస్వామి, నల్లపురెడ్డిపల్లె గ్రామ సమీపంలోని గుండాలయ్య కోన, పంచలింగాల కోన, మురారిచింతల వద్ద ఉన్న కోనగవేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానాలు, నామాలగుండు సిద్ధలింగేశ్వరస్వామి ఆలయం వద్ద శివరాత్రి రోజున పౌరాణిక నాటక ప్రదర్శనలు ఉండటంతో చుట్టుపక్కల భక్తులు పెద్దసంఖ్యలో హాజరై పరమశివుడిని దర్శించి జాగరణలు చేస్తుంటారు.

కమలాపురంలో..

కమలాపురం : స్థానిక పాతాళ సోమేశ్వరాలయం, మండలంలోని చదిపిరాళ్లలో వెలసిన శ్రీ అసగ్తేశ్వర స్వామి ఆలయంతో పాటు గంగవరం, పెద్దచెప్ప లి, చిన్నచెప్పలి,కోగటం,దాదిరెడ్డిపల్లె, తదితర గ్రామాలలో వెలసిన శివాలయాలను ముస్తాబు చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు అన్నదానం ఏర్పాటు చేయనున్నారు. రాత్రి భజన బృందాల వారిచే భజనలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

లింగాలలో..

లింగాల : మండలంలోని లింగాల, పార్నపల్లె, వెలిదండ్ల, బోనాల, దొండ్లవాగు, మురారిచింతల, ఇప్పట్ల, తేర్నాంపల్లి, అక్కులుగారిపల్లి, అంబకపల్లె, తదితర గ్రామాల్లో వెలసిన శివాలయాల్లో మహాశివరాత్రి వేడుకలు నిర్వహించేందుకు శివాలయాలు ముస్తాభయ్యాయి. వనంబావి శివాలయంలో భక్తులు జాగరణ నిర్వహించేందుకు చంచు నాటకం అనే పౌరాణిక నాటక ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. అన్ని శివాలయాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ఆలయాల చైర్మన్‌ల ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న గ్రూప్‌ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ సుధీకర్‌రెడ్డి, తదితరులు

పులివెందుల టౌన్ : పట్టణంలోని శ్రీరంగనాథస్వామి, శ్రీ మిట్టమల్లేశ్వరస్వామి గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీకర్‌రెడ్డి, అంకాలమ్మ, ఆంజనేయస్వామి దేవస్థానాల చైర్మన్ నాగేంద్రప్రసాద్‌లు గురువారం స్థానిక శ్రీ మిట్టమల్లేశ్వరస్వామి కల్యాణ మండపంలో ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే పాలక మండలి సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారాన్ని కడప, ప్రొద్దుటూరు టెంపుల్స్ ఆలయాల ఇన్‌స్పెక్టర్ ఆర్.ఆర్.నరసింహ సింగ్ ఆధ్వర్యంలో చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మళ్లీ తమను గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్లగా పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి, పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, తొండూరు మండల ఇన్‌చార్జి వైఎస్ మధుసూధన్‌రెడ్డి, లింగాల, సింహాద్రిపురం ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి, వైఎస్ కుటుంబ సభ్యులందరికి ధన్యవాదాలు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా కోట్లాది రూపాయల నిధులు దేవాలయాలకు సీఎం, ఎంపీల సహకారంతో విడుదల చేశారన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

సేంద్రీయ ఉత్పత్తి దుకాణం ప్రారంభం



దుకాణాన్ని ప్రారంభిస్తున్న సుస్థిర వ్యవసాయ కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామాంజనేయులు

వేంపల్లె : మహిళా రైతుల సహకార సంఘం ఆధ్వర్యంలో సేంద్రీయ ఉత్పత్తులతో పండించిన పంటలను విక్రయించేందుకు దుకాణం ప్రారంభించినట్లు సుస్థిర వ్యవసాయ కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామాంజనేయులు తెలిపారు. గురువారం మండలంలోని మునల్‌రెడ్డిపల్లి గ్రామంలో సేంద్రీయ దుకాణం ఆయన ప్రారంభించి మాట్లాడారు. మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకుని నాబార్డు సహకారంతో మెడికల్ క్యాంపు నిర్వహించగా అందులో ఎక్కువ మంది మహిళల్లో ఐరన్ లోపాన్ని గుర్తించామన్నారు. రైతులందరునంఘాలుగా ఏర్పడి సేంద్రీయ ఎరువులతో పండించిన ఉత్పత్తులను గ్రమీణ ప్రాంతాల్లోనే విక్రయించేందుకు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంల సుస్థిర వ్యవసాయ కేంద్రం రాష్ట్ర డైరెక్టర్ ఆదినారాయణ, నాబార్డు డీడీఎం విజయ విహారి, డీసీసీబీ మేనేజర్ బాలాజీ, హార్టికల్చర్ అధికారి రెడ్డయ్య, ఎస్పీఓ చైర్మన్ మల్లేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పేదల కళ్లల్లో ఆనందం చూడటమే ప్రభుత్వ లక్ష్యం

చెన్నూరు : పేదల కళ్లల్లో ఆనందం చూడటమే ప్రభుత్వ లక్ష్యమని చింతకొమ్మదిన్నె జెడ్పీటీసీ సభ్యుడు పి.నరేన్ రామాంజులరెడ్డి తెలిపారు. గురువారం ఆయన మండలంలోని శివాలపల్లె, గోపవరం, గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు ప్రజలకు ఏమి చేయలేదన్నారు. అవ్వ తాతలు, అక్కా చెల్లెమ్మలు, అన్నదమ్ములు, అందరూ ఆలోచించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మ రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌వీఎస్ఆర్, సర్పంచ్ ముమ్మడి సుదర్శన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ఆర్(చిన్న), రాష్ట్ర చిన్న పరిశ్రమల శాఖ డైరెక్టర్ చల్లా వెంకటసుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చిన్నబాబు, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామ్ మూర్తి, జేసీఎస్ మండల కన్వీనర్ నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



కేకేను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు : పెద్దముడియం మండలంకు చెందిన కె.కె.కొండారెడ్డి గురువారం నాగులకట్టలోని తన నివాసంలో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కొంత కాలంగా ఆయన రాజకీయాలకు దూరంగా ఉన్నారు. గతంలో ఆయన మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డికి అనుచరుడుగా ఉన్నారు. ప్రస్తుతం ఆదినారాయణరెడ్డికి దూరంగా ఉన్నారు. మార్కెట్ యార్డు చైర్మన్ రమణారెడ్డి, డాక్టర్ ఆగస్టీన్‌రాజు, సర్పంచ్ సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలు ప్రభుత్వ భవనాలను ప్రారంభించిన ఎంపీ



తొండూరులో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్ మధురెడ్డిలను ఆహ్వానిస్తున్న స్థానిక నాయకులు



సింహాద్రిపురం : జీకేఎల్ఐ గెస్ట్‌హౌస్‌ను ప్రారంభిస్తున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

తొండూరు : మండలంలోని గోటూరు, ఆగడూరు, మల్లెల గ్రామాల్లో తొండూరు మండల ఇన్‌చార్జి వైఎస్.మధురెడ్డి, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డితో కలిసి ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా గోటూరులో వేణుగోపాల్‌రెడ్డి, వెంకటరెడ్డిలతో కలిసి భవనాలను ఎంపీ ప్రారంభించారు. అగడూరులో ఎంపీటీసీ శివశంకర్‌రెడ్డి, సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి గజమాలతో ఎంపీని సత్కరించారు. అనంతరం అక్కడే పలు భవనాలను ఆయ న ప్రారంభించారు. మల్లెల గ్రామంలో రూ. 40కోట్లతో నిర్మించిన బీసీ బాలికల గురుకుల పాఠశాల, రూ.1.35 కోట్లతో నిర్మించిన షాదీఖానాను ఎంపీ ప్రారంభించారు. కార్యక్రమంలో రవీంద్రారెడ్డి, సురేష్‌రెడ్డి, రూప, రామమునిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, శశికాంత్‌రెడ్డి, రమణారెడ్డి, దశరథరామిరెడ్డి పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : మండలంలోని పైడిపాలెం ప్రాజెక్టు సమీపంలో రూ.3కోట్ల వ్యయంతో నిర్మించిన జీకేఎల్ఐ గెస్ట్‌హౌస్‌ను కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం గెస్ట్‌హౌస్ వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాన్ని, సీసీరోడ్ల సుందరీకరణ లైట్లను ఆయన ప్రారంభించారు. మల్లికార్జున్‌రెడ్డి, శ్రీనివాసులు, అశోక్, శ్రీకాంత్‌రెడ్డి, ఝాన్సీరాణి, అరుణ, రామ్మోహన్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, బ్రహ్మనందరెడ్డి, హరినాథ్‌రెడ్డి, శివారెడ్డి, భాస్కర్‌రెడ్డి, ద్వారకనా థరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదింటి కల నిజం చేసిన సీఎం

వేంపల్లె : రాష్ట్రంలోని ప్రతి పేదింటి కలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిజం చేశారని వేంపల్లె ఎంపీపీ లక్ష్మిగాయత్రి తెలిపారు. గురువారం స్థానిక సచివాలయం-1 జగనన్న కాలనీల్లోని ఇళ్ల స్థలాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను లబ్ధిదారులకు ఆమె అందజేసి మాట్లాడారు. సంక్షేమం ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపగా అభివృద్ధి ద్వారా మండలస్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అనేక గ్రామాలు మెరుగుపడ్డాయన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కటిక చంద్ర, మణిగోపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు వెంకటేష్, బికారి, బాబయ్య, సచివాలయ కన్వీనర్ నసీమ్ బాషా, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతోనే ప్రజలకు లబ్ధి

ఎర్రగుంట్ల : సంక్షేమ పథకాలతోనే ప్రజలు లబ్ధి పొందుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన కలమల్ల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఇంటింటికి వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాల లబ్ధి గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చిన ఏకై క సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వాదించాలని ప్రజలను కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకంటే ప్రజలకు ఎక్కువ మేలు చేకూర్చి రాష్ట్రాన్ని వైఎస్ జగన్ అభివృద్ధి పథంలో నడుపుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ సభ్యులు టీడీపీ సానుభూతి పరులకే పథకాలు అందేవన్నారు. ఉపమండలాధ్యక్షుడు పొన్నశ్రీను, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ చేయూతతో అక్కచెల్లెమ్మలకు లబ్ధి



వైఎస్సార్ చేయూత చెక్కులను పంపిణీ చేస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల రూరల్ : వైఎస్సార్ చేయూత అక్కచెల్లెమ్మలకు భవితలాంటిదని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్‌లు తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాల మహిళలతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. వైఎస్సార్ చేయూత ద్వారా 4 సంవత్సరాలలో ఏడాది రూ.18,750ల చొప్పున 8,870 మంది మహిళలకు రూ.16,63,12,500 మహిళల ఖాతాలలో జమచేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి మహిళను లక్షాధికారి చేయాలన్న లక్ష్యంతో మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. హౌసింగ్‌కు సంబంధించి 20980కి గానూ 1824 మంది అర్హులైన వారికి గృహాలు మంజూరయ్యాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన వారు 90 శాతం మంది వివిధ పథకాల ద్వారా లబ్ధిపొందారన్నారు. మహిళలు తమవంతు కృషి చేసి రాబోవు ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. అనంతరం వైఎస్సార్ చేయూత కింద మంజూరైన చెక్కులను డ్వాక్రా సంఘాలకు అందజేశారు. కార్యక్రమంలో సివిల్‌సప్లై డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, వైస్ చైర్మన్ హాఫీజ్, మెప్మా సీఎంఎం రాజేశ్వరి, మెప్మా అధికారులు, ఆర్పీలు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం

పులివెందుల రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్రంలోని నూరుబాషా దూదేకులు రుణపడి ఉంటారని నూరుబాషా కార్పొరేషన్ చైర్మన్ రసూల్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం నూరుబాషా కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇండియన్ హిందూ దూదేకులుగా ఉండటం వల్ల విద్యార్థులు సర్టిఫికెట్లతో రుణాల విషయంలో ఇబ్బందులు పడుతుండేవారు. ఈ విషయమై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో ఇండియన్ హిందూ దూదేకులుగా ఉండడాన్ని మార్చి ఇండియన్ ముస్లిం నూరుబాషా దూదేకులుగా మార్చి సర్క్యులర్ ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తాడిపత్రి నూరుబాషా గౌరవ అధ్యక్షుడు నబీరసూల్, పులివెందుల తాలూకా అధ్యక్షుడు ఫకృద్దీన్, సంపత్, ఉస్సేన్ పీరా, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహం ఏర్పాటుకు వినతి

పులివెందుల టౌన్ : తొలి స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కాంశ్య విగ్రహాన్ని పట్టణంలోని రాఘవేంద్రహాల్ సర్కిల్‌లో ఏర్పాటు చేసేందుకు అనుమతివ్వాలని రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ నియోజకవర్గ నాయకులు గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డిని కలసి వినతిపత్రం అందజేశారు. ఆయన తనవంతు సహాయ సహకారాలు ప్రభుత్వం ద్వారా అందిస్తానన్నారు. బాకరాపురం కౌన్సిలర్ రాజశేఖర్‌రెడ్డి, రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా సాగిన కౌన్సిల్ సమావేశం

ఎర్రగుంట్ల : మున్సిపల్ కౌన్సిల్ సమావేశం గురువారం ఉదయం మున్సిపల్ చైర్మన్ ఎం హర్షవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన ఆయన చాంబర్‌లో సాదాసీదాగా జరిగింది. సమావేశంలో పొందుపరిచిన అజాండలోని ప్రధాన అంశాలపై కౌన్సిల్‌లో చర్చించారు. అనంతరం కౌన్సిలర్లు వారి వార్డులలో ప్రధాన సమస్యలను కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌లు ఎం.జైబున్నీసా, చంద్రకళ, కమిషనర్ రామకృష్ణయ్య, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యుల పాల్గొన్నారు.

- నేడు మహిళా దినోత్సవం

మహిళలకు



మహిళలు ఇంటికే పరిమితమయ్యే రోజులకు కాలం చెల్లాయి. ప్రభుత్వ ఉద్యోగాలే కాదు.. ప్రజా ప్రతినిధులుగా ప్రజా సేవలో నడిచే రోజులొచ్చాయి. గత టీడీపీ ప్రభుత్వంమహిళాభ్యున్నతికి మంగళం పాడితే.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అగ్రభాగం ఇచ్చి అందలం ఎక్కించింది. ముందడుగు వేస్తున్నారు.

వల్లూరు : కమలాపురం నియోజకవర్గ పరిధిలో ఒక మునిసిపాలిటీ, ఆరు మండలాలు ఉన్నాయి. నగర పంచాయతీగా అప్‌గ్రేడ్ అయింది. మొట్ట మొదటి చైర్మన్‌గా ఎస్సీ వర్గానికి చెందిన మహిళ మార్పూరి మేరి ఎన్నికయ్యారు. 12 మంది మహిళా కౌన్సిలర్లు వున్నారు. ఆరు మండలాల్లో మహిళలు నలుగురు ఎంపీపీలుగా, ముగ్గురు జడ్పీటీసీలుగా, వున్నారు. నియోజవర్గం మొత్తం మీద 32 మంది మహిళలు ఎంపీటీసీలుగా, 55 మంది మహిళలు సర్పంచ్‌లుగా సారధ్యం వహిస్తున్నారు. నియోజకవర్గంలోని సచివాలయాల్లో మొత్తం 298 మంది మహిళా ఉద్యోగులు పని చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల్లో మహిళలకే ప్రాధాన్యత లభిస్తోంది. అనేక పథకాల లబ్ది వారి బ్యాంకు ఖాతాలకే జమ చేయడం ద్వారా వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత, జగన్న తోడు, అమ్మ వడి వంటి పథకాల ద్వారా మహిళా ప్రాధాన్యతను చాటి చెబుతూ వారి కుటుంబాల ఆర్థిక స్వాలంబనకు తోడ్పాటు నందిస్తోంది. ఇంటి స్థలాలకు సంభందించి పట్టాలను మహిళల పేరుపై రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వడం ద్వారా మహిళా పక్షపాతిగా నిలుస్తోంది. కమలాపురం నియోజకవర్గంలో మచ్చుకు కొన్ని సంక్షేమ పథకాల ద్వారా మహిళలకు అందిన లబ్ది వివరాలు ఇలా వున్నాయి.

మహిళలకు వైఎస్సార్‌సీపీ అందించిన లబ్ధి..

పథకం	లబ్ధిదారులు	రూ.కోట్లలో
వైఎస్ఆర్ ఆసరా	34435	96.06
వైఎస్ఆర్ చేయూత	17875	52.73
వైఎస్సార్ సున్నావడ్డీ	45758	27.97
కాపు నేస్తం	807	2.84
ఈబీసీ నేస్తం	5586	15.67
ఇంటి పట్టాలు	3313	

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : జమ్మలమడుగ నియోజకవర్గంలో ఆరు మండలాలు, రెండు మున్సిపాలిటీలు ఉన్నాయి.అందులో జమ్మలమడుగు మున్సిపల్‌చైర్‌పర్సన్‌గా వేల్పుల శివమ్మ, వైస్ చైర్మన్‌గా పోరెడ్డి రామలక్షుమ్మలతోపాటు మరో11 మంది కౌన్సిలర్, ఒక కోఆప్షన్ సభ్యురాలుగా వుంటే మున్సిపాలిటిని అభివృద్ధిపంథాలో నడిపిస్తున్నారు.

ఎంపీపీలుగా...

నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఐదు మండలాల్లో ఎంపీపీలుగా మహిళలే ఉండడం విశేషం. జమ్మలమడు మండల ఎంపీపీగా హరిత, ఎర్రగుంట్ల మండల అధ్యక్షురాలిగా మూలె లక్ష్మీదేవి, మైలవరం మండల ఎంపీపీగా చెరెడ్డి సావిత్రి, పెద్దముడియం ఎంపీపీగా కేకే సుధ కొండాపురం ఎంపీపీగా లక్ష్మీదేవి మండలాధిపతులుగా ఉన్నారు.

సగభాగానికి మించి..

మైలవరం మండలంలో 14మంది సర్పంచ్‌లు, జమ్మలమడుగులో 4,ముద్దనూరు 13, ఎర్రగుంట్ల 12,కొండాపురం 11పెద్దముడియం 12 మంది. మొత్తం 66మంది మహిళ సర్పంచ్‌లుగా ఉన్నారు.

మహిళలకు వైఎస్సార్‌సీపీ అందించిన లబ్ధి..

పథకం	లబ్ధిదారులు	రూ.కోట్లలో
వైఎస్ఆర్ ఆసరా	39764	118.49
అమ్మ ఒడి	31390	136.06
వైఎస్సార్ సున్నావడ్డీ	53949	30.52
వసతి దీవెన	20323	23.54
విద్యా దీవెన	22149	60.50
ఇంటి పట్టాలు	3400	

జగనన్నను మరో సారి సీఎం చేయండి



లేటపల్లెలో ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి

కమలాపురం : దేశంలో ఎక్కడాలేని విధంగా అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మరో సారి సీఎం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి ప్రజలను కోరారు. గురువారం మండల పరిధిలోని లేటపల్లె, నసంతపురం గ్రామాలలో ఆమె ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో మహిళలు ఆమెకు హారతులు పడుతూ స్వాగతం పలికారు. ఈ ఐదేళ్లలో రాష్ట్రంలో జగనన్న, నియోజకవర్గంలో తన తండ్రి అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. గతంలో ఎన్నడూలేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టిందన్నారు. ముఖ్యంగా వలంటీర్, సచివాలయ వ్యవస్థలు తీసుకువచ్చి ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. త్వరలో జరిగే సాధారణ ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి, పోచిమరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వంశీనాథ్ రెడ్డి, సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాలెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రవి శంకర్, గండి భారతి, ఎన్‌సీ పుల్లారెడ్డి, శివకిషోర్‌రెడ్డి, మహ్మద్ సాదిక్, లక్ష్మీనారాయణరెడ్డి, నిఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొలతలకు తరలివచ్చిన భక్తజనం



పొలతలలో గుడారాలు వేసుకున్న భక్తులు

పెండ్లిమర్రి : పొలతల క్షేత్రానికి గురువారం జిల్లా నలుమూల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ ఛైర్మన్ అంబటి నాగమల్లారెడ్డి, ఈఓ శ్రీనువాసులుల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాటు చేపట్టారు. శుక్రవారం ఉదయం 9.30 గంటలకు ముత్యాల తలంబ్రాలతో శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం రాత్రి 10 గంటలకు రథోత్సవం అక్కదేవతల గుడి వరకు ఉంటుందన్నారు. ఘాట్ రోడ్డు వద్ద ఒన్‌వే కావడంతో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా పోలీసులు ఒక వైపు వాహనాలు పంపిన తర్వాత ఇంకోక వైపు వాహనాలను పంపుతున్నారు. తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ,ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డిలు ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. కడప డీఎస్పీ షరీఫ్ పర్యవేక్షణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అసాంఘీక కార్యకలాపాలు జగరకుండా గట్టి చర్యలు చేపట్టారు.